సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

SK1 one NEWS HD

# సీమకిరణం

RNI APTEL / 2018/76380

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 331. | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | మంగళవారం 03-02-2026


## వాస్తవాలను వక్రీకరించొద్దు: పురంధేశ్వరి స్ట్రాంగ్ వార్నింగ్



- కేంద్ర బడ్జెట్ ఏపీ కి లాభదాయకమని మాజీ కేంద్రమంత్రి, బీజేపీ ఎంపీ పురంధేశ్వరి అన్నారు.
- పోలవరానికి రూ. 3.300 కోట్లు, అమరావతికి రూ.400 కోట్లు, 15వ ఆర్థిక సంఘం రికమెండేషన్ కొనసాగిస్తూ రూ. 63 వేల కోట్లు, 16వ ఆర్థిక సంఘం గ్రాంట్ రూ.1.04 లక్షల కోట్ల ప్రయోజనాలు ఏపీకి బడ్జెట్‌లో ఉన్నాయని చెప్పారు.
- బడ్జెట్‌ను వైసీపీ నేతలు సరిగా అర్థంచేసుకోవాలని సూచించారు.

కేంద్ర బడ్జెట్ ఏపీ కి లాభదాయకమని మాజీ కేంద్రమంత్రి, బీజేపీ ఎంపీ పురంధేశ్వరి అన్నారు.కేంద్ర బడ్జెట్‌పై కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తో మిగతా 2లో

## అదంతా ట్రాప్..

# జాగ్రత్తగా ఉండండి

అభివృద్ధికి పునాదులు వేసింది టీడీపీనే..

అధికారం కోల్పోయామనే అసహనంతో రెచ్చగొట్టేందుకు యత్నం

ఆ పార్టీ ట్రాప్ లో పడొద్దంటూ పార్టీ నేతలకు సూచన

మంత్రులు, టీడీపీ సీనియర్ నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్

జగన్ హయాంలో తిరుమలలో మహాపాపం చేశారు.. సీఎం చంద్రబాబు ఫైర్

రాయలసీమలో ఉద్యాన రంగం అభివద్ధి..

ఆంధ్రప్రదేశ్ లో అలజడి సృష్టించాలని, హింసను ప్రేరేపించాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు.

ఇందులో భాగంగానే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దని టీడీపీ నేతలకు ఆయన సూచించారు

ఈ మేరకు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ఆయన ఈ రోజు ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

అధికారం కోల్పోయామనే అసహనంతోనే వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు.

అందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని, సంయమనం పాటించాలని చెప్పారు.

### వైసీపీ చర్యలపై అప్రమత్తంగా ఉండండి.

### రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది.

### చరిత్రలో లేని మెజార్టీ కూటమికే దక్కింది



ఆంధ్రప్రదేశ్ లో అలజడి సృష్టించాలని, హింసను ప్రేరేపించాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. ఇందులో భాగంగానే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. ఈ మేరకు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ఆయన ఈ రోజు ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.అధికారం కోల్పోయామనే అసహనంతోనే వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని మిగతా 2లో

## సుప్రీంకోర్టు సిట్ విచారణకు మేం రెడీ




- తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో కూటమి ప్రభుత్వం తప్పు బయటపడటంతో తమపై ఎదురుదాడి చేస్తున్నారని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు.
- తమ ప్రభుత్వ హయాంలో నెయ్యిని కొనుగోలు చేసిన భోలే బాబా డెయిరీ.. 2018కి ముందు హర్ష్ ఫ్రెష్ డెయిరీగా ఉందని తెలిపారు.
- భోలేబాబా డెయిరీ గతంలో కూడా నెయ్యి సరఫరా చేసిందన్నారు.

తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో కూటమి ప్రభుత్వం తప్పు బయటపడటంతో తమపై ఎదురుదాడి చేస్తున్నారని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు.తమ ప్రభుత్వ హయాంలో మిగతా 2లో

## శ్రీవారి లడ్డూ నుంచి ప్రజల దృష్టి

# మళ్లించేందుకే అంబటిపై హత్యాయత్నం


### ఎవరినీ వదలం.. కేసులు వేస్తాం

వారందరి పేర్లూ డిజిటల్ బుక్‌లో నమోదు చేస్తాం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

విధ్వంసాన్ని నిలువరించాల్సిన పోలీసులు కళ్లప్పగించి చూడటం దారుణం

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకే వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కూటమి ప్రభుత్వం దాడులకు తెగబడుతోందని ఆ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.



ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకే వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కూటమి ప్రభుత్వం దాడులకు తెగబడుతోందని ఆ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అంబటి ఇంటిపై దాడి చేసి, విధ్వంసం సృష్టించిన వారితో పాటు వారికి సహకరించిన పోలీసులనూ వదిలి పెట్టబోమని, మిగతా 2లో

## కల్తీ నెయ్యి కాదు... అది అసలు నెయ్యే కాదు



వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ కోసం వాడింది కల్తీ నెయ్యి కాదని.. అది అసలు నెయ్యే కాదని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.

శ్రీతల్పగిరి రంగనాథ స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో కూటమి పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ కోసం వాడింది కల్తీ నెయ్యి కాదని.. అది అసలు నెయ్యే మిగతా 2లో

## దేశ ఆర్థిక శక్తిని పెంపొందించడంలో

# కీలకంగా ఉంటుంది

### కేంద్ర బడ్జెట్‌పై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద ఊతం కల్పించబడిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు

ఒంద్రం ప్రవేశపెట్టిన రూ.53.47 లక్షల కోట్ల బడ్జెట్‌లో రక్షణ, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, రవాణా, విద్య, వైద్యం, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలకు ప్రాధాన్యత కేటాయించడం దేశ ఆర్థిక శక్తిని పెంపొందించడంలో కీలకంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద ఊతం కల్పించబడిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. మిగతా 2లో

## ప్రపంచంలో పవర్ చేతులు మారుతోంది.. ఎలాన్ మస్క్

ప్రపంచ జీడీపీలో 26.6 శాతం వాటాతో చైనా తొలి స్థానంలో , 17 శాతం వాటాతో భారత్ రెండో స్థానంలో ఉన్న వైనం




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలతో ప్రపంచ దేశాలు ఆర్థికంగా కుదుపులకు గురవుతున్న వేళ, సంక్షోభంలో ఉన్న గ్లోబల్ ఎకానమీకి చైనా, భారత్‌లు కీలక చోదక శక్తులుగా మారాయని అంతర్జాతీయ మిగతా 2లో

## తొలి గ్రామీ అవార్డుతో చరిత్ర సృష్టించిన దలైలామా

'మెడిటేషన్స్' అనే స్పోకెన్-వర్డ్ ఆల్బమ్‌కు ఈ పురస్కారం

ఈ విభాగంలో ట్రెవర్ నోవా, జస్టిస్ కెటాంజీ బ్రౌన్ జాక్సన్‌లను అధిగమించిన వైనం



టిబెటన్ ఆధ్యాత్మిక గురువు 14వ దలైలామా అరుదైన ఘనత సాధించారు. సంగీత ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే గ్రామీ అవార్డును తొలిసారి గెలుచుకున్నారు. మిగతా 2లో

## ఖమేనీ హెచ్చరికలు.. ట్రంప్ బేఖాతర్


అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.





అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాషింగ్టన్‌తో ఒప్పందం కుదుర్చుకునేందుకు మిగతా 2లో

## పవన్ తల్లిని తిట్టినప్పుడు ఏమయ్యారు?.. ఆ రోజు మీ కులం గుర్తుకు రాలేదా?



- ముద్రగడకు కౌంటర్‌గా టీడీపీ నేత బుద్దా వెంకన్న బహిరంగ లేఖ
- అవసరమైనప్పుడే కులం గుర్తుకొస్తుందా? అని సూటి ప్రశ్న
- పవన్ కల్యాణ్, నారాయణ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీత
- జగన్ హయాంలో చంద్రబాబుపై దాడులను ఎందుకు ఖండించలేదని విమర్శ
- చంద్రబాబుపై అసూయతోనే ముద్రగడ లేఖలు రాస్తున్నారని ఆరోపణ మిగతా 2లో

## 'చంద్రబాబూ గుర్తుంచుకోండి..

# చరిత్ర చెప్పే సత్యం ఇది'

తప్పుల్ని ప్రశ్నిస్తుంటే కూటమి ప్రభుత్వం జీర్ణించుకోలేక తమ పార్టీ నేతలపై, వారి ఇళ్లపై దాడులు చేయిస్తోందని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైరయ్యారు.

ఈ మేరకు ఆయన ఎక్స్ లో చంద్రబాబుకు సున్నితమైన హెచ్చరిక చేశారు.

ఆ ఇద్దరి ఇళ్లకు పెట్టిన నిప్పు.. మీరు మీ ప్రభుత్వానికి పెట్టుకున్నట్లేనని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.

అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లకు పెట్టిన నిప్పు అరాచకానికి, ఆటవిక పాలనకు, "జంగిల్‌రాజ్"కు ప్రతీక అని తెలిపారు. కానీ ఈ నిప్పు ద్వారా ప్రజాస్వామ్యంపై రగిల్చిన మంటలతో పుట్టిన వేడి, చంద్రబాబు సర్కార్‌ను దహించివేస్తుందని జోస్యం చెప్పారు.

### అదే నిప్పు మీ ప్రభుత్వాన్ని దహించేస్తుంది

### ఆటవిక పాలన అంతం కాక తప్పదు

### అంబటి రాంబాబు, జోగి రమేష్ఇళ్లకు నిప్పు జంగిల్‌రాజ్‌కు ప్రతీక



తప్పుల్ని ప్రశ్నిస్తుంటే కూటమి ప్రభుత్వం జీర్ణించుకోలేక తమ పార్టీ నేతలపై, వారి ఇళ్లపై దాడులు చేయిస్తోందని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైరయ్యారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో చంద్రబాబుకు సున్నితమైన హెచ్చరిక చేశారు. ప్రజాస్వామ్యంలో, మీరు చేసిన తప్పుడు ఆరోపణలు తప్పు అని, ఏకంగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన ల్యాబులు చీణదీ, NDRI నిర్ధారణ చేసిన తర్వాత, మీరుచేసిన మిగతా 2లో

## సీఎంను తిట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ తీవ్రంగా ఖండించారు.
- అంబటి రాంబాబు వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అసభ్య వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ తీవ్రంగా ఖండించారు. మిగతా 2లో

# రోడ్డు ప్రమాదాల నివారణలో పౌరుల పాత్ర అత్యంత కీలకం

ఎస్సై అనిల్ కుమార్



**ప్యాపిలి ఫిబ్రవరి 02 (సీమ కిరణం న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణలో పౌరుల పాత్ర అత్యంత కీలకమని ఎస్సై అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని జలదుర్గం పిఎస్ పరిధిలోని చిగురు మాన్ సర్కిల్ నందు సోమవారం జలదుర్గం ఎస్ఐ అనిల్ కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిగడ్డి ట్రాక్టర్ వాళ్ళు రాత్రి సమయాలలో తరలించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి అందువల్ల ట్రాక్టర్లలో వరిగడ్డి తరలించేవారు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు తరలించుకోవాలని సూచించరు. రాత్రి సమయాలలో ట్రాక్టర్ లో ఉన్న వరిగడ్డి వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులకు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశలు ఎక్కువ ఉన్నాయన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించి తీసుకోవాలని ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు.

# వచ్చిరాని వైద్యం చేస్తే చర్యలు తప్పవు

ఆర్ఎంపీ, పీఎంపీ చికిత్స కేంద్రాల్లో తనిఖీలు

వైద్యాధికారి డాక్టర్ రాహుల్





**ప్యాపిలి ఫిబ్రవరి 02 (సీమ కిరణం న్యూస్):** పట్టణంలోని పలు ప్రాథమిక చికిత్సా కేంద్రాలను వైద్యాధికారి రాహుల్ ఆరోగ్య సిబ్బంది. రాఘవేంద్ర గౌడ్ మనోహర్ రెడ్డితో కలిసి సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యపరంగా ఎలాంటి అర్హత లేకుండా వచ్చిరాని వైద్యం చేస్తున్నట్లు ప్రజల ఆరోపణలు వస్తున్నాయని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ క్లినిక్‌లు నడుపుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే చట్టపర చర్యలు తప్పవని వైద్య అధికారి డాక్టర్ రాహుల్ హెచ్చరించారు. ఆర్ఎంపీ బోర్డులు పెట్టుకుని ఎంబీబీఎస్ స్థాయి పరిధి దాటి వైద్యం చేస్తున్న వైద్యులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎలాంటి అర్హత లేకుండా విచ్చలవిడి గా యాంటీబైటిక్, ఇస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# అత్యవసర సమయం లో మహిళల రక్షణ కవచం శక్తి యాప్

ఈవ్ టీజింగ్,లైంగిక వేధింపులు,బాల్యవివాహాలు అరికట్టెందుకు శక్తి యాప్ ఆయుధం

అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ హెల్ప్ లైన్ కు సమాచారం ఇవ్వండి



**చీరాల,ఫిబ్రవరి:02,(సీమకిరణం న్యూస్) :** బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి మోయిన్ సూచనలతో ఇంకొల్లు పరిధిలోని ఇంకొల్లు ఆదర్శ స్కూల్ నందు హై స్కూల్ విద్యార్థులకు ఇంకొల్లు ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం సభ్యులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంకొల్లు ఎస్సై సురేష్, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ హరిబాబు, మరియు కానిస్టేబుల్ కే సుబ్బారావు లు విద్యార్థుల కు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంకొల్లు ఎస్సై మరియు శక్తి బృందం ఎస్ఐ హరి బాబు లు శక్తి యాప్ గురించి వివరించారు.ఈ శక్తి యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగపడుతుందని,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. అలా మనల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మన తల్లిదండ్రులకు, మీరు చదువుకునే పాఠశాల గురువులకు తెలియ చెప్పాలని, రోజురోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియాలో ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయం లో సహాయం కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112, 181,1091,1098 కు సమస్య వచ్చినప్పుడు సమాచారం తెలిపిన వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అనగా,చిన్న పిల్లలపై లైంగిక వేధింపుల చట్టం గురించి మరియు మహిళల రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహనను కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇంకొల్లు ఎస్సై సురేష్ మరియు శక్తి టీమ్ కానిస్టేబుల్ సుబ్బారావు, శక్తి టీమ్ ఎస్ఐ ఏ హరిబాబు పిసి కే సుబ్బారావు, పాఠశాల కరస్పాండెంట్ శ్రీ తోటకూర విజయ భాస్కర్, సునీత మరియు పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# డోన్ లో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం







**డోన్ టౌన్, ఫిబ్రవరి 2, (సీమ కిరణం న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు అనుచితమైన, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఈ రోజు సోమవారం డోన్ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కూటమి నాయకులు మరియు కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తూ, ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, రాష్ట్ర ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని నాయకులు పేర్కొన్నారు.ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం తగదని, అలాగే భవిష్యత్తులో ఇలాంటి అసభ్య రాజకీయ వ్యాఖ్యలకు చోటు లేకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కూటమి నాయకులు వలసల రామకృష్ణ, పనిరాజు, ఓం ప్రకాష్, చనుగొండ్ల శ్రీరాములు, జయరాముడు, రవి, సలింద్ర శ్రీనివాసులు, భూమ నాగన్న కార్యకర్తలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# చట్టపరిధిలో విచారించి అర్జీలు త్వరితగతిన పరిష్కారించాలి

వృద్ధులు మహిళలను

పదే పదే పోలీస్ స్టేషన్ కుపిలిపించ వద్దు

అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వతం పరిష్కారం చూపాలి

సమస్యలు విన్నవించుకున్నా 62 మంది అర్జీదారులు

జిల్లా ఎస్పీ బి ఉమా మహేశ్వర్



**బాపట్ల, ఫిబ్రవరి:02,(సీమకిరణం న్యూస్) :** చట్టపరిధిలో త్వరితగతిన విచారించి అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 62 మంది అర్జీదారులు తమ సమస్యలను విన్నవించుకొని రాతపూర్వక అర్జీలను అందజేశారు.జిల్లా ఎస్పీ అర్జీదారుల సమస్యలను కూలంకషంగా విని, వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్టపరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఒకవేళ అర్జీని పోలీస్ శాఖ చట్టపరిధిలో పరిష్కరించడం సాధ్యంకాని పక్షంలో ఆ సమస్య పరిష్కారానికి సంప్రదించవలసిన అధికారుల వివరాలను అర్జీదారులకు తెలియజేయాలన్నారు. అర్జీలు పదేపదే పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వృద్ధులు, మహిళలను పదేపదే పోలీస్ స్టేషన్లు, పోలీస్ కార్యాలయాలకు పిలిపించవద్దని సూచించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సంబంధిత విభాగానికి పంపాలని అధికారులకు స్పష్టం చేశారు.కుటుంబ కలహాలు, భూవివాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మోసాలు తదితర పలు సమస్యల పరిష్కారానికి సంబంధించి 62 అర్జీలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ మహిళా ఎస్ఐ లక్ష్మీరాజ్యం, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అనుభవ రాహిత్యంతో రాష్ట్రం పదేళ్లు వెనుకబాటు







రూ-17 కోట్ల 37 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

యనమలలో సబ్ స్టేషన్ ప్రారంభం,రోడ్లకు శంకుస్థాపన

95 మందికి 51,48,729 సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

రూ 4 కోట్ల స్త్రీ నిధి చెక్కులు పంపిణీ

మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి

**పర్చూరు, జనవరి:02,(సీమకిరణం న్యూస్) :** రాష్ట్ర పాలనపై అవగాహన, అనుభవం లేని వ్యక్తికి అధికారాన్ని అప్పగించడం వల్ల గత ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోకపోగా, పదేళ్ల పాలనలో వెనుకబాటుకు గురైందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు అన్నారు. ఆ పరిస్థితిని ప్రత్యక్షంగా అనుభవించిన ప్రజలే అపార అనుభవం, సమర్థత కలిగిన చంద్రబాబు నాయుడుకు మళ్లీ ముఖ్యమంత్రి పదవి అప్పగించారని తెలిపారు.సోమవారం పర్చూరు నియోజకవర్గంలోని యద్దనపూడి, మార్టూరు మండలాల్లో నిర్వహించిన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ చార్జీల తగ్గింపు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజల మీద భారం లేకుండా చేశామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తాను మంత్రి అయిన అనంతరం తొలిసారిగా యనమదల విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశామని, ఆ తరువాతే రాష్ట్రవ్యాప్తంగా 200కుపైగా ఉపకేంద్రాలకు శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వంలో ట్రూ-అప్ చార్జీల పేరిట సామాన్యులపై విద్యుత్ భారం మోపారని, ఆ భారాన్ని కూటమి ప్రభుత్వం ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించిందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ చార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మరో రూ.1.19 పైసలు తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పెన్షన్లు, ఫీజు బకాయిలు, రైతులకు భరోసా ఒకే సంతకంతో పెన్షన్లు పెంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని, దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం విద్యార్థుల కాలేజీ ఫీజు బకాయిలు పెట్టగా, కూటమి ప్రభుత్వం ఒకేసారి రూ.10 వేల కోట్లు విడుదల చేసిందని గుర్తు చేశారు.దేశంలో తొలిసారిగా బార్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేసిందని, దీనికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషే కారణమని తెలిపారు. ఈ క్రమంలో బార్లీ రైతులకు రూ.270 కోట్లు విడుదల చేశామని చెప్పారు. పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యద్దనపూడి అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ఐదేళ్ల రాక్షస పాలన అనంతరం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతోందన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు, భౌతిక దాడులు తప్ప అభివృద్ధి లేదని, తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా అభివృద్ధి, సంక్షేమాన్ని వేగవంతం చేసిందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచబోమని స్పష్టం చేశారు.యద్దనపూడి మండలంలో సాగునీరు, తాగునీరు, రోడ్ల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, అన్ని గ్రామాలకు ఇంటింటి కుళాయి ద్వారా నీటి సరఫరా లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. నీటి వసతి కల్పిస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం యద్దనపూడి, పూనూరు ఉపకేంద్రాలపై అధిక లోడ్ కారణంగా లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతుండటంతో యనమదలలో కొత్త ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఉపకేంద్ర నిర్మాణానికి స్థలం కేటాయించిన డాక్టర్ లింగా శ్రీనివాసరావు, కేవీ రెడ్డిలను అభినందించారు. యద్దనపూడిలో పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు పర్చూరు నియోజకవర్గంలో రూ.17 కోట్ల 37 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.రూ.1.40 కోట్ల వ్యయంతో యనమదల నుంచి బల్లికురవ--పోలూరు ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.85లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. యనమదలలో రూ.4.65 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. దర్శి నుంచి వలపర్ల సమీపంలోని ఎంఎస్ఎంఈ సేజ్ వరకు రూ.6 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.స్త్రీ నిధి పథకం కింద రూ.4 కోట్ల రుణాలు మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం 95 మందికి రూ.51,48,729 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. డీఆర్డీఏ సహకారంతో ఆరుగురు లబ్ధిదారులకు ఒక్కో లబ్ధిదారునికి రూ.70 వేల సబ్సిడీతో 6 ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో వివిధ శాఖ ల అధికారులు, కూటమి నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగం గా పూర్తి చేయాలి

నిరుపేదలకు జీవనోపాధి చూపాలి

విధులలో అధికారులు

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ డా " వి వినోద్ కుమార్



**బాపట్ల,ఫిబ్రవరి:02,(సీమకిరణం న్యూస్) :** ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం ఆయన కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా అభివృద్ధి అంశాలను ప్రామాణికంగా తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జి రామ్ జి పథకంగా మార్పు చేస్తున్నందున మంజూరైన పనులన్నీ శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పేరు మార్పు నేపథ్యంలో రెండు నెలల్లో ఎలాంటి మంజూరులు ఉండవన్నారు. మంజూరైన పనులని పూర్తి చేయాలని, పూర్తి చేసిన పనులకు తక్షణమే బిల్లులు ఆన్ లైన్ లో సమర్పించాలన్నారు. అధికారులు జాప్యం చేయరాదని సూచించారు. 233 గ్రామపంచాయతీలలో ఉపాధి పనులు జరగకపోవడంపై అధికారులను నిలదీశారు. నిరుపేదలకు జీవనోపాధి చూపాలని, కూలి పనులు వేగంగా చేపట్టాలన్నారు. జల శక్తి అభియాన్ పనులు నిజాంపట్నంలో జాప్యం జరగడంపై అరా తీశారు. రేపల్లెలో మురికినీరు ఇంకుడు గుంతల నిర్మాణంలో జాప్యం ఉండరాదన్నారు. వర్మి కంపోస్ట్ యూనిట్ల నిర్మాణం సర్వేగంగా పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు 90 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. పల్లె పండుగలో 350 పనులు మంజూరు కాగా కేవలం 136 పనులు పురోగతిలో ఉండడం ఏమిటని కలెక్టర్ నిలదీశారు. మంజూరైన పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామపంచాయతీ భవనాలు పది మంజూరు కాగా, రెండు భవనాల నిర్మాణం మాత్రమే మొదలు కావడం ఏమిటన్నారు. నిర్మాణ పనులు వేగంగా పనులు ప్రారంభించాలన్నారు. ఉద్యాన పంటలు, కొబ్బరి మొక్కలు లక్ష్యం మేరకు నాటాలన్నారు. భవిష్యత్తు తరాలకు ప్రయోజనంగా ఉండేలా పనులు చేయాలన్నారు. ఉగాది నాటికి 6, 441 గృహ నిర్మాణాలు పూర్తి చేయడం లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. మార్చి 18వ తేదీ నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రతి వారానికి అధికారులు లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, ఎంపీడీవోలు,ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ప్రభుత్వం తెదేపాదే : రత్నాపల్లి ఆనంద్ యాదవ్



**వెల్దుర్తి, ఫిబ్రవరి 02, (రిపోర్టర్ నూర్ బాష), (సీమకిరణం న్యూస్) :** తెదేపా ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని తెదేపా నాయకులు రత్నాపల్లి ఆనంద్ యాదవ్ అన్నారు. బ్రహ్మగుండం రహదారిలోని ఎర్రచెరువులో ఉన్న సారవంతమైన మట్టిని రైతులు సోమవారం స్వచ్ఛందంగా తమ పొలాలకు ట్రాక్టర్ల ద్వారా తరలించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ యాదవ్, తెదేపా నాయకులు వెంకటేశ్వర్లు, గోపాల్, యల్లయ్య తదితరులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. రైతుల పొలాల్లో సారవంతమైన మట్టిని తరలించేందుకు పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాంబాబు అధికారులతో చర్చించి అవసరమైన అనుమతులు ఇప్పించారని తెలిపారు. ఎర్రచెరువు మట్టిని పొలాలకు తీసుకెళ్లడం వల్ల పంటల దిగుబడి పెరిగే అవకాశం ఉందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం జీవో జారీ చేయడంపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాంబాబు గారికి తెదేపా నాయకులు, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంట కాలువలో గుర్తు తెలియని మృతదేహం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రూరల్ పోలీసులు

### మృత దేహాన్ని గుర్తిస్తే పోలీస్ అధికారులకు సమాచారం అందించండి



**చీరాల, ఫిబ్రవరి: 02, (సీమకిరణం న్యూస్) :** చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోటవారిపాలెం అంబేద్కర్ నగర్ సమీపంలో ఎన్ హెచ్ --216 జాతీయ రహదారి పక్కన ఉన్న పంట కాలవలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. మృతురాలు వివరాలు, ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉందని, మృతురాలి వయస్సు సుమారు 25 సం "నుంచి 30 సం "లోపు కలిగి ఉంటుందని రూరల్ ఎసై చంద్రశేఖర్ తెలిపారు. మహిళను ఎవరైనా గుర్తించిన, వివరాలు తెలిసిన చీరాల డిఎస్పీ- 9121102140, రూరల్ ఇన్స్పెక్టర్ -9121102143, రూరల్ ఎసై- 91211022144 ఈ నెంబర్లు కు సమాచారం అందివ్వాలని రూరల్ ఎసై చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## మైండ్ బ్లాక్ అయ్యే ఆఫర్. రూ. 2 లక్షలు ఉంటే చాలు.. ఈ కారు ఇంటికి తెచ్చుకోవచ్చు



టాటా సియెర్రా కొత్త లుక్‌తో మార్కెట్‌లోకి వచ్చేసింది. రూ. 11.49 లక్షల నుంచి ప్రారంభమయ్యే ఈ ఎస్‌యూవీని కేవలం రూ. 2 లక్షల డౌన్ పేమెంట్‌తో మీ సొంతం చేసుకోవచ్చు. పెట్రోల్, డీజిల్ ఇంజిన్ ఆప్షన్లతో.. త్వరలో ఎలక్ట్రిక్ వేరియంట్‌తో అందుబాటులోకి రానుంది. ఐకానిక్ ఎస్‌యూవీ టాటా సియెర్రా కొత్త లుక్‌తో మార్కెట్‌లోకి వచ్చేసింది. న్యూ లుక్, శక్తివంతమైన ఇంజిన్లు, అందుబాటు ధరలో దొరుకుతోంది. 1990లలో మొదటిసారిగా మార్కెట్‌లోకి వచ్చిన ఈ కారు అప్పట్లో తెగ క్రేజ్ సంపాదించింది. ఇప్పుడు, సరికొత్త టెక్నాలజీ, ప్రీమియం ఇంటీరియర్స్, న్యూ లుక్‌తో కస్టమర్లను మరింతగా ఆకట్టుకోబోతోంది. కొత్త టాటా సియెర్రా బేస్ మోడల్ ధర రూ. 11.49 లక్షల నుంచి ప్రారంభమై, టాప్ మోడల్ ధర రూ. 18.49 లక్షల వరకు ఉంటుంది. అయితే ఈ ధరలు వివిధ నగరాలు, షోరూమ్‌లను బట్టి మారే అవకాశం ఉంది. అలాగే కస్టమర్లు కేవలం రూ. 2 లక్షల డౌన్ పేమెంట్ చెల్లించి ఈ కారును ఈఎమ్ఐ ద్వారా పొందొచ్చు. సియెర్రా ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ వెర్షన్లలో అందుబాటులో ఉంది. ఈ సంవత్సరంలో దీని ఎలక్ట్రిక్ వెర్షన్ కూడా మార్కెట్‌లోకి రానుంది. ఇంజిన్ ఆప్షన్ల విషయానికి వస్తే.. ఇందులో 1.5 లీటర్ టిజిడిఐ హైపీరియన్ టర్బో పెట్రోల్ ఇంజిన్ ఒకటి. ఇది 6-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. 160 బీహెచ్‌పి పవర్, 255 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మరొకటి 1.5 లీటర్ నాచురల్లీ ఆస్పిరేటెడ్ రెవోట్రాన్ పెట్రోల్ ఇంజిన్. ఇది 6-స్పీడ్ మాన్యువల్ లేదా 7-స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో అందుబాటులో ఉంటుంది. 106 బీహెచ్‌పి పవర్, 145 ఎన్ఎమ్ టార్క్‌ను అందిస్తుంది. డీజిల్ వేరియంట్‌లో 1.5 లీటర్ కైరోజెట్ ఇంజిన్ ఉంది. ఇది మాన్యువల్ గేర్‌బాక్స్‌తో 118 బీహెచ్‌పి పవర్, 260 ఎన్ఎమ్ టార్క్, ఆటోమేటిక్ వేరియంట్‌లో 280 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం భారత ఆటోమొబైల్ మార్కెట్‌లో టాటా సియెర్రా.. క్రెటా, సెల్టోస్, డస్టర్ లాంటి ఎస్‌యూవీలతో పోటీ పడనుంది.

## ఏసీ, రిఫ్రిజిరేటర్,ఫ్యాన్లు, టీవీల ధరలు భారీగా పెరగనున్నాయా అసలు కారణం ఏంటి



మీరు ఎలక్ట్రానిక్స్ వస్తువులను కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? మీపై మరింత భారం పడే అవకాశం కనిపిస్తోంది. ఏసీ, రిఫ్రిజిరేటర్, ఫ్యాన్లు, టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. అయితే ధరలు పెరగడానికి కారణం ఏంటో తెలుసుకుందాం.. మీరు ఎలక్ట్రానిక్స్ కొనాలని ఆలోచిస్తుంటే ఈ విషయాన్ని తెలుసుకోవడం ముఖ్యం. రాగి ధరల నిరంతర పెరుగుదల ప్రభావం ఇప్పుడు మార్కెట్లో ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ రంగాలలో ధరలు ప్రతి వారం మారుతూ ఉంటాయి. ఇది వ్యాపారుల ఉద్రిక్తతను పెంచింది. జనవరిలో రిఫ్రిజిరేటర్లు సహా అనేక ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు ఇప్పటికే పెరిగాయని చెబుతున్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో రాగితో తయారు చేసిన ప్రతిదాని ధరలు దాదాపు 10 శాతం పెరుగుతాయని తెలుస్తోంది. దీని అర్థం పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు +ూ సంస్కరణల ప్రయోజనాన్ని పొందలేరు. ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, ఫ్యాన్లు వంటి అనేక గృహోపకరణాలను ఉపయోగిస్తారు. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం సంస్కరణలను ప్రవేశపెట్టింది. దీని కారణంగా కార్ల నుండి ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్ల వరకు అనేక ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు తగ్గాయి. కానీ ఇప్పుడు ఈ ఉపశమనం పొందడం కష్టమవుతుందని ఎలక్ట్రానిక్స్ డీలర్లు భావిస్తున్నారు.

**ధర ఎంత పెరిగింది?**

గత రెండు నెలల్లో రాగి ధర దాదాపు 40 శాతం పెరిగిందని, అంటే గతంలో కిలోకు రూ.1,000కి లభించే రాగి ధర ఇప్పుడు దాదాపు రూ.1,400కి చేరుకుందని నివేదికలు చెబుతున్నాయి. ఇది ఇప్పటికే మార్కెట్‌పై ప్రభావం చూపుతోంది. జనవరి ప్రారంభంలో ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, ఫ్యాన్లను తయారు చేసే అనేక కంపెనీలు తమ ధరలను పెంచాయి. వచ్చే నెలలో ఈ వస్తువుల ధరలు 10 శాతం పెరుగుతాయని భావిస్తున్నారు. రాగి ధర పెరగడం వల్ల సామాన్యులు, పారిశ్రామికవేత్తలు ఇద్దరిపై ఒత్తిడి పెరిగిందని పారిశ్రామికవేత్తలు తెలిపారు. కంపెనీలు ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్ల ధరలను పెంచాయి.

# ఇన్వెస్టర్లకు అలర్ట్.. ఈ స్టాక్ వ్యాల్యూ కేవలం 6 నెలల్లో 194 శాతం పెరిగింది ఎందుకో తెలుసా

రాగి ధరలు బంగారం, వెండికి పోటీగా దూసుకుపోతున్నాయి. జనవరి 29న హిందూస్తాన్ కాపర్ షేర్లు 20 శాతం పెరిగి రూ.760.05 చేరాయి. గత 6 నెలల్లో 194 శాతం ర్యాలీ చేసింది. ఇది పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలు చూపుతోంది. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి..రాగి ధరలు కూడా బంగారం, వెండి పోటీ పడుతున్నాయి. తాజాగా జనవరి 29న హిందూస్తాన్ కాపర్ షేర్ల విలువ భారీగా పెరిగింది. చీూజులో కంపెనీ స్టాక్ 20 శాతం పెరిగి, దాని అప్పర్ సర్క్యూట్ పరిమితి రూ.760.05 వద్ద ముగిసింది. గత ఆరు నెలల్లో స్క్రిప్ట్ 194 శాతం పైగా ర్యాలీ చేసిందని డేటా చూపిస్తుంది. రాగి ధరలలో స్థిరమైన ర్యాలీ కారణంగా హిందూస్తాన్ కాపర్ షేర్లు దూసుకెళ్తున్నాయి. వీజశలో ఫిబ్రవరి నెలకు సంబంధించిన కాపర్ ఫ్యూచర్స్ ఉదయం ట్రేడింగ్‌లో 6.49 శాతం పెరిగి కిలోకు రూ.1,407 వద్ద ట్రేడవుతున్నాయి. శుక్రవారరో లోహం ధర జీవితకాల గరిష్ట స్థాయి రూ.1,432.35కి చేరుకుంది భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, బలహీనమైన డాలర్ మధ్య భౌతిక ఆస్తులకు బలమైన పెట్టుబడిదారుల డిమాండ్ కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో రాగి కూడా రికార్డు గరిష్టాన్ని తాకింది. షాంఘై ఫ్యూచర్స్ ఎక్స్ఛేంజ్‌లో అత్యంత చురుకైన రాగి ఒప్పందం 0330 +మీ (ఉదయం 9:00 గంటలకు) మెట్రిక్ టన్నుకు 6.35 శాతం పెరిగి 108,740 యువాన్లకు (15,652.12 డాలర్లు) చేరుకుంది. ఈ సెషన్ ప్రారంభంలో ఆల్‌టైమ్ గరిష్ట స్థాయి 109,570 యువాన్‌లను తాకింది. బంగారం, వెండిలో బలమైన లాభాల నుండి పెట్టుబడిదారులు తరలివెళ్లడంతో రాగి ధర పెరుగుతోందని వ్యాపారులు చెబుతున్నారు. శుక్రవారం వీజశలో రాగి ధర జీవితకాల గరిష్ట స్థాయి రూ.1,432.35కి చేరుకుంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, బలహీనమైన డాలర్ మధ్య భౌతిక ఆస్తులకు బలమైన పెట్టుబడిదారుల డిమాండ్ కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో రాగి కూడా రికార్డు గరిష్టాన్ని తాకింది.

**గోల్డ్‌మన్ సాచ్స్ విశ్లేషణ**



రాగి ఆధిపత్యం పెరుగుతుండటం ప్రపంచ మైనింగ్ రంగం ఆదాయ మిశ్రమాన్ని పునర్నిర్మిస్తోంది. ఇండోనేషియా మైనింగ్ అసోసియేషన్ ప్రకారం ఒకప్పుడు డాక్టర్ కాపర్ అని పిలువబడే ఈ లోహం ఇప్పుడు బ్లూమ్‌బెర్గ్ ఇంటెలిజెన్స్ వస్తువుల కింగ్ రూపాంతరం చెందింది. 2026 నాటికి వైవిధ్యభరితమైన మైనర్ల జుదీ×ణాలో రాగి వాటా 35 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా, ఇది ఎనిమిది సంవత్సరాల క్రితం 21 శాతం నుండి పెరిగింది. ప్రధానంగా పెరిగిన ఉత్పత్తి వాల్యూమ్‌ల కంటే అధిక ధరలు, పోర్ట్‌ఫోలియో సరళీకరణ కారణంగా ఇది జరిగింది. గోల్డ్‌మన్ సాచ్స్ రీసెర్చ్ ఇటీవల రాగి ధరల పెరుగుదల వెనుక మూడు కీలక అంశాలను గుర్తించింది. మొదటగా డిసెంబర్‌లో లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్ గిడ్డంగుల నుండి లోహాన్ని ఉపసంహరించుకోవడానికి కొనుగోలుదారులు అభ్యర్థనలను బాగా పెంచారు. ఇది ఖూ వెలుపల గట్టి సరఫరా పరిస్థితులను నొక్కి చెబుతుంది. రెండవది, మౌలిక సదుపాయాలను శక్తివంతం చేయడానికి, చల్లబరచడానికి ఉపయోగించే డేటా సెంటర్‌లకు గణనీయమైన మొత్తంలో రాగి అవసరం కావడంతో, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో ముడిపడి ఉన్న బలమైన డిమాండ్ అంచనాలు పెరిగాయి. మూడవ అంశం ఏమిటంటే ఖూ ఆర్థిక విధాన రూపకల్పన కూడా రాగి ధరల పెరుగుదలకు కారణం అవుతోంది.

# మళ్లీ పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు ఈ సారి ట్రంప్ తాతే కారణం




మళ్లీ పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు.. ఈ సారి ట్రంప్ తాతే కారణం..అమెరికా-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ చమురు మార్కెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. బ్రెంట్ ముడి చమురు ధరలు 70 డాలర్లు దాటగా, కూడా పెరిగింది. ట్రంప్ బెదిరింపులు, ఇరాన్ ప్రతిస్పందనతో పరిస్థితి విషమిస్తోంది. హార్మూజ్ జలసంధి ద్వారా చమురు సరఫరాకు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది. అమెరికా, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ఇప్పుడు ప్రపంచ చమురు మార్కెట్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తున్నాయి. బ్రెంట్ ముడి చమురు ధరలు సెప్టెంబర్ తర్వాత మొదటిసారిగా బ్యారెల్‌కు 70 డాలర్లు దాటాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని బెదిరించిన తర్వాత ధరలలో ఈ పెరుగుదల కనిపించింది. లండన్ మార్కెట్లో బ్రెంట్ నార్త్ సీ క్రూడ్ బ్యారెల్ కు 2.4 శాతం పెరిగి 70.06 డాలర్లకు చేరుకుంది. అమెరికా బెంచ్‌మార్క్, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ కూడా బ్యారెల్ కు 2.6 శాతం పెరిగి 64.82 డాలర్లకు చేరుకుంది. ఉద్రిక్తతలు తీవ్రమైతే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేస్తూ ఇరాన్ తన అణు కార్యక్రమానికి సంబంధించి చర్చలకు వెంటనే ముందుకు రావాలని అన్నారు. ఏదైనా ఒప్పందం అణ్వాయుధాలతో సంబంధం లేకుండా ఉండాలని, అన్ని పార్టీలకు న్యాయంగా ఉండాలని ఆయన రాశారు. ఇరాన్ చర్చలు జరపకపోతే, పరిస్థితి మరింత తీవ్రంగా మారవచ్చని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి అమెరికాను స్పష్టంగా హెచ్చరించడంతో ఇరాన్ ఏదైనా సైనిక చర్యకు వేగంగా, కఠినంగా స్పందిస్తుందని, ఈ ప్రాంతంలో సంఘర్షణ భయాన్ని పెంచింది. మార్కెట్ నిపుణుడు డారెన్ నాథన్ ప్రకారం.. అమెరికా, ఇరాన్ మధ్య వివాదం తీవ్రమైతే, ఇరాన్ రోజువారీ చమురు ఉత్పత్తి సుమారు 3 మిలియన్ బ్యారెళ్లపై ప్రభావం చూపవచ్చు. అంతేకాకుండా ప్రపంచ ఇంధన సరఫరాకు కీలకమైనదిగా పరిగణించబడే హార్మూజ్ జలసంధి ద్వారా చమురు, గ్యాస్ ట్యాంకర్ల కదలికకు అంతరాయం కలగవచ్చు. మార్కెట్ ప్రస్తుతం భయాన్ని అనుభవిస్తోందని నిపుణులు భావిస్తున్నారు. మాటల యుద్ధం తీవ్రమవుతున్న కొద్దీ, పెట్టుబడిదారులు చమురును సురక్షితమైన స్వర్గధామంగా చూస్తున్నారు. అందుకే బ్రెంట్ ముడి చమురు నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. పరిస్థితి మెరుగుపడకపోతే, రాబోయే రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉంది.

# ఆ వీధి మొత్తం బంగారమే.. ప్రపంచంలోనే మొట్టమొదటి గోల్డ్ స్ట్రీట్.. ఎక్కడంటే




దుబాయ్ ప్రభుత్వం ప్రపంచంలోనే తొలి 'గోల్డ్ స్ట్రీట్' ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. డీరా ప్రాంతంలో నిర్మించబడే ఈ నూతన 'దుబాయ్ గోల్డ్ డిస్ట్రిక్ట్'లో వెయ్యికి పైగా బంగారు దుకాణాలుంటాయి. 'హోమ్ ఆఫ్ గోల్డ్'గా పిలువబడే ఈ ప్రాజెక్ట్ దుబాయ్‌ను బంగారం, ఆభరణాల వాణిజ్యానికి అతిపెద్ద అంతర్జాతీయ కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. దుబాయ్ ప్రభుత్వం ఒక అద్భుతమైన ప్రణాళికను ప్రకటించింది. ప్రపంచంలోనే 'మొట్టమొదటి గోల్డ్ స్ట్రీట్' బంగారు దుకాణాలతో కూడిన వీధిని దుబాయ్‌లో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ దుబాయ్ కోసం కొత్త 'దుబాయ్ గోల్డ్ డిస్ట్రిక్ట్'లో భాగం. దీనిని 'హోమ్ ఆఫ్ గోల్డ్' అని పిలుస్తారు. దుబాయ్‌ను బంగారం, ఆభరణాల వాణిజ్యానికి అతిపెద్ద కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ ప్రకటించారు.

**1,000 కి పైగా బంగారు దుకాణాలు**

ఈ గోల్డ్ స్ట్రీట్ పూర్తిగా బంగారంతో తయారు అవుతుంది. ఇప్పటికే బంగారు వ్యాపారానికి ప్రసిద్ధి చెందిన దుబాయ్‌లోని డీరా ప్రాంతంలో ఈ రహదారిని నిర్మిస్తున్నారు. పర్యాటకులు బంగారం, ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ కొత్త డిస్ట్రిక్ట్‌లో రిటైల్ దుకాణాలు, హోల్‌సేల్ ట్రెండింగ్, బులియన్ (బంగారు కడ్డీలు), పెట్టుబడి, ఆభరణాలకు సంబంధించిన ప్రతిదీ ఒకే చోట అందుబాటులో ఉంటుంది. ఇక్కడ కనీసం వెయ్యికి పైగా రిటైల్ బంగారు దుకాణాలు ఉంటాయి. అందువల్ల ఇది పర్యాటకులు, వ్యాపారులకు పెద్ద ఆకర్షణగా ఉంటుంది. దుబాయ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకానమీ అండ్ టూరిజం దుబాయ్ ఫెస్టివల్స్ అండ్ రిటైల్ ఎస్టాబ్లిష్‌మెంట్ కింద పనిచేసే ఇత్రా దుబాయ్ ఈ ప్రాజెక్టును ప్రారంభించింది. ఈ వీధి రూపకల్పన, కచ్చితమైన స్థానం, పూర్తి సమయం పూర్తి వివరాలను దశలవారీగా విడుదల చేస్తారు. ప్రాజెక్ట్ ప్రారంభంలో దుబాయ్ ప్రభుత్వం తన మొదటి వీడియోను విడుదల చేసింది. దుబాయ్ ఎల్లప్పుడూ లగ్జరీ, ఆవిష్కరణలకు ప్రసిద్ధి చెందింది. బుర్జ్ ఖలీఫా, పామ్ ఐలాండ్స్, ఇప్పుడు గోల్డ్ స్ట్రీట్ దుబాయ్ గర్వకారణంగా ఉంటాయి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO.27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830,8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com